

సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,1 నవంబర్ 2025
8 పేజీలు


# వేగవంతంగా వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టం అంచనాలు

**- దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే ధర్మరాజు**





**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు నాచుగుంట,నాచుగుంట బ్రిడ్జినుండికాగుపాడు వరకు,నారాయణపురంలో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను, నారాయణపురంలో ఇటీవల మరమ్మత్తులు చేసిన వంతెనను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,, శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడిజరిగిననష్టాన్ని అడిగి తెలుసుకుని రైతులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలు వివరాలు పూర్తి స్థాయి లో అంచనా వేసే కార్యక్రమంలో జిల్లా అధికారులు,మండల,గ్రామ స్థాయి సిబ్బందితో పరస్పర సమన్వయంతో నష్టం అంచనాలు రూపొందించడం నిమగ్నమైఉన్నారనితెలిపారు. తుఫాన్ సమయంలోప్రజలుజిల్లాయంత్రాంగం సూచనలు పాటిస్తూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.తుఫాను బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు.నేలకొరిగిన వరి, ఉద్యానవన పంటలు ఎన్యూమరేషన్ కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరిగిందని, పూర్తి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి,సాయం అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రినాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా సహాయ కార్యక్రమాలు, ముందస్తు జాగ్రత్తలు మాకు ఎంతో స్పూర్తిని కలిగి నియోజక వర్గం లో ప్రతిరోజు 18 గంటలు పైగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ,ప్రజలకు,రైతులకు ధైర్యాన్నినింపామనిఅన్నారు.కూటమిప్రభుత్వం లో ముఖ్యమంత్రిచంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ముందస్తు జాగ్రత్తలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం వలన

- తరువాయి 2లో..

# దేశ సమైక్యత, సమగ్రతకు కృషి

- కేంద్ర భారీ పరిశ్రమలశాఖ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు
- సర్దార్ పటేల్‌కు ఘన నివాళి అర్పించి, ఐక్యతా ప్రతిజ్ఞ చేసిన కేంద్ర మంత్రి వర్మ



**న్యూఢిల్లీ/భీమవరం,సూర్యబ్యూరో :** భారతదేశ ఏకీకరణలో కీలక పాత్ర పోషించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని 'రాష్ట్రీయ ఏక్తాదివస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం)ను ఢిల్లీలోని భారీపరిశ్రమలశాఖ కార్యాలయంలో కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

- తరువాయి 2లో..

# ప.గో.జిల్లా పోలీసులకు కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ స్పెషల్ ఆపరేషన్ అవార్డు



**భీమవరం,మేజర్‌న్యూస్:** సమాజ భద్రతకు, న్యాయం సాధనకు ప్రతిబింబంగా నిలిచిన పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు మరోసారి జాతీయస్థాయిలో గౌరవం అందుకున్నారు.ఇటీవల కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ ప్రకటించిన యూనియన్ హోమ్ మినిస్టర్ స్పెషల్ ఆపరేషన్ మెడల్"ను ఈ జిల్లా పోలీస్ బృందం సాధించింది.ఈ పురస్కారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా జరుపుకునే రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా ప్రకటించబడింది.డెడ్ బాడీ పార్సిల్ కేసులో శ్రేష్ఠ విచారణకు ఈ అవార్డు లభించింది.ఉండి మండలం యందగండి గ్రామంలో తులసిఅనేమహిళకు మృత దేహం పార్సిల్ రూపంలో రావడంతో దేశవ్యాప్తంగా సంచలనంగా మారినఈ ఘటనను

- తరువాయి 2లో..

# వైభవంగా శ్రీ గంగానమ్మ,శ్రీ మహాలక్ష్మమ్మ,శ్రీ పోతురాజుబాబుల జాతర

**- పాల్గొన్న ఎమ్మెల్యేలు బడేటి, చింతమనేని, మేయర్ నూర్జహాన్, అప్పలనాయుడు, భక్తులు**









**ఏలూరు,మేజర్‌న్యూస్ :** హేలాపురి ఘన చరిత్రకు తార్కాణంగా నిలిచే తూర్పువీధి గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి అంకురార్పణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యేలు బడేటి చంటి,చింతమనేని ప్రభాకర్ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తూర్పువీధిలో వేంచేసియున్న శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ పోతురాజుబాబుల జాతర మహోత్సవానికి అంకురార్పణగా ముడుపు కట్టే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వారిని తూర్పువీధి కొలుపుల కమిటి కన్వీనర్ వంకినేని భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగాసత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బడేటి, చింతమనేని మాట్లాడుతూ

- తరువాయి 2లో..

# తుఫాన్ ముంపు ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

- ఉప్పుటేరులో గంటసేపు పంటులో ప్రయాణించి స్లూయిస్ పరిశీలన
- కాలువలు, డ్రెయిన్ల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు





**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం రూరల్ ప్రాంతంలోని శుక్రవారం గూట్లపాడు శివారు,కొత్త పూసల మర్రు,దొంగపిండి, నాగిడి పాలెం, తోక తిప్ప ప్రాంతాలలో అధిక వర్షాలకు ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా ముంపు గురైన ప్రాంతాలను విస్తృత స్థాయిలో కలియతిరిగి స్థానిక నివాసితుల నుండి సమస్యలను, ముంపుకు గురవ్వడానికి గల కారణాలను, పరిష్కార మార్గాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ పర్యటించిన గ్రామాలలో ప్రధానంగా ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా కొద్దిపాటి వర్షానికే మా నివాస ప్రాంతాల చుట్టూ వద్దకు నీరు చేరుతుందని ఆవేదవ్యక్తం చేశారు. త్రాగడానికి మంచినీళ్ల

- తరువాయి 2లో..

# వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించిన జిల్లా ఎస్పీ శివ కిషోర్






**ఏలూరు,మేజర్‌న్యూస్** : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పెరేడ్ గ్రౌండ్ నుండి రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ జండా ఊపి ఎస్ పి కె. ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ రన్ ఫర్ యూనిటీ ర్యాలీకి జండా ఊపి ప్రారంభించారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ విద్యార్థిని, విద్యార్థులకు, పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందచేశారు.వక్తృత్వ పోటీలలో స్కూలు, కాలేజీ విభాగాలలో రోల్ ఆఫ్ స్టూడెంట్స్ ఇన్ ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అబ్యూస్‌మొదటి బహుమతి పి కామాక్షి9వ క్లాస్ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏలూరు,ద్వితీయ బహుమతి డి చందన 9వ తరగతి శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్,తృతీయ బహుమతి శ్రీవల్లి టెన్త్ క్లాస్ శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏలూరు కు లభించాయి.పోలీస్ చిల్డ్రన్స్ విభాగంలో కె హర్షవర్ధని కే బ్రహ్మం ఏఆర్.పి.సి 2277 టెన్త్ క్లాస్ మొదటి బహుమతిని,ద్వితీయ బహుమతి శృతి డాటర్ ఆఫ్ ఎస్ నాగబాబు హెూంగార్డ్ 10 టెన్త్ క్లాస్ శ్రీ సురేష్ చంద్రబాబు గుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్,పి దుర్గా యువ శంకర్ సన్ ఆఫ్ పివి రమణారావు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ 14 ఫస్ట్ ఇంటర్మీడియట్ ఎన్నారై కాలేజ్ ఏలూరుకు లభించాయి.పోలీసు విభాగంలో నిర్వహించిన ద రోల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రజెంట్ డే పోలీసింగ్ లోమొదటి బహుమతి కే వెంకటేష్ ఆర్ ఎస్ ఐ డిఎఆర్ ఏలూరు,ద్వితీయ బహుమతి శేఖర్ రావు,కానిస్టేబుల్ 1251 డిఐఆర్ ఏలూరు అనువర్లకు అందజేశారు. వ్యాసరచన పోటీలలో స్కూలు కాలేజీల విభాగంలో రోల్ ఆఫ్ స్టూడెంట్స్ ప్రొడక్షన్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్స్,పోలీస్ పిల్లల విభాగంలో కె మీనామృత డాక్టర్ ఆఫ్ బ్రహ్మయ్య ఏఆర్పిసి 2277 ఇంటర్మీడియట్ ఎన్నారై జూనియర్ కాలేజీ,ఏలూరు ద్వితీయ బహుమతి ప్రతింగ శ్రీవిద్య జూనియర్ కాలేజ్ నూజివీడు తృతీయ బహుమతి కె షణ్ముఖ తండ్రి సత్యనారాయణ 2808 సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్,పోలీస్ సిబ్బందికి నిర్వహించిన పోటీలలో ఎం మణికుమార్ ఏఆర్పిసి 37 డిఐఆర్ ఏలూరు బి వెంకటేష్ పిసి 210 8 ఏఎన్ఎస్ ఏలూరు తృతీయ బహుమతి సిహెచ్ రామకృష్ణ పిసి, నూజివీడు టౌన్ పిఎస్ వారికి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా నగదు ప్రశంస పత్రములు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్ పి ఎన్. సూర్య చంద్ర రావు, ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఆర్.ఐలు సతీష్ పవన్ కుమార్ ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ , త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ ముంపు ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

మొదటిపేజి తరువాయి

రావడంలేదని, వచ్చిన అవి కనీసం వాడుకోవడానికి కూడా వీలు కాని విధంగా ఉన్నాయని, త్రాగునీటికి వాటర్ టిన్ లు తెచ్చుకొని కోరుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తొలుత గూట్లపాడు శివారు కోతిమొగ డ్రైయిన్ వద్ద వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. కోతిమొగ డ్రైయిన్ ఆనుకుని ఆక్రమణ కారణంగా డ్రైయిన్ సాఫీగా నీటిపారుదల లేదని దీని కారణంగా ఈ ప్రాంతమంతా నీటి ముంపుకు గురవుతుందని స్థానికులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. కొత్త పూసల మర్రు కాలని సందర్శించి అక్కడ నీటి ముంపుకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. స్లూయిస్ సమస్య కారణంగా బ్యాక్ వాటర్ వస్తుందని,కరెంటు స్తంభాలు పాడైపోయాయని, తదితర సమస్యలను వారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఆయా సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అవసరమైతే మరి కొన్ని రోజులు పునరావస కేంద్రాన్ని కొనసాగించాలని ఆర్డీవోకు సూచించారు.వైద్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం దొంగపిండి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో నిలిచిన నీటిని పరిశీలించి,తుఫాను సమయంలో ఎన్ని అడుగుల మేరకు నీరు వచ్చింది అని హెచ్ఎంను ఆరా తీశారు.సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దొంగపిండి వద్ద బొండాడ ట్రైయిన్ లో ఒక గంట సేపు పంటుపై ప్రయాణించి కృష్ణ జిల్లా లక్ష్మీపురం వద్ద ఉప్పుటేరులో బొండాడ డ్రైయిన్ కలిసే ప్రాంతానికి చేరుకొని అక్కడ స్లూయిస్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులను స్లూయిస్ వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.గొల్లవారిని తిప్పలో పీహెచ్సీ లేని కారణంగా అనారోగ్యం వచ్చిన, మహిళలకు ప్రసవం వచ్చిన తుందుర్రు తీసుకెళ్లవలసి వస్తుందని, త్రీఫేస్ కరెంటు అవసరం ఉందని, కరెంట్ పోల్స్ ను మార్చడంతో పాటు, కరెంటు వైర్లను కూడా మార్చాలని ఆ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తోకతిప్ప గ్రామంలో ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి స్థానిక ప్రజలతో ముంపుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట క్షేత్రస్థాయి పరిశీలనలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఇరిగేషన్ శాఖ కెనాల్స్ ఈఈ యు.రమేష్, డ్రైయిన్స్ ఈఈ రుద్ర నరసింహ అప్పారావు, కెనాల్స్ డిఈ పి ఎన్ వి వి ఎస్ మూర్తి, ఏఈ జయప్రకాష్, ఏఈ డ్రైయిన్స్ ఎండి ఖాదర్, హౌసింగ్ ఏఈ వి.శశి కుమార్, భీమవరం ఎంపిడిఓ గంగాధర్ రావు, దొంగ పిండి సర్పంచ్ బొడ్డు రేవతి, మాజీ సర్పంచ్ నాగిడి ముత్యాలరావు, జడ్పీ స్కూల్ హెచ్ఎం జె.వీరభద్రం, పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్య, స్థానిక పెద్దలు తిరుమాని శ్రీరాములు, స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలల్లో భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని తాడేపల్లిగూడెం పట్టణం పోలీస్ స్టేషన్ కూడలి వద్ద తాడేపల్లిగూడెం సీఐ బోణం అదిప్రసాద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా తాడేపల్లిగూడెం ఎమ్మార్వో సునీల్ కుమార్ పాల్గున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది మరియు పోలీసులు, క్యాండిల్స్ పట్టుకొని పట్టణంలో ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మార్వో సునీల్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలను రక్షించడంలో, నేరస్తులను పట్టుకునే క్రమంలో ఎంతోమంది పోలీసులు అసువులు బాసరన్నారు. వారి త్యాగ ఫలాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. సిఐ ఆది ప్రసాద్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పురస్కరించు కొని రోజుకొక అవగాహన కార్యక్రమాన్ని నెరవేస్తున్నామన్నారు, దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం మెగా రక్తదాన శిబిరాన్ని, సాయంత్రం పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళులు అర్పించామన్నారు.

## వైభవంగా శ్రీ గంగానమ్మ,శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ పోతురాజుబాబుల జాతర

మొదటిపేజి తరువాయి

హేలాపురి చరిత్రలో ప్రత్యేక గుర్తింపును,ఖ్యాతిని పొందిన తూర్పువీధి గంగానమ్మ జాతర మహెూత్సవం వైభవోపేతంగా జరగాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే అందరూ కలిసికట్టుగా జాతరను నిర్వహించుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మమిళ్ళపల్లి పార్ధసారధి, కో– ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు,పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టం అంచనాలు

మొదటిపేజి తరువాయి

సురక్షితంగా తుఫాను నుండి బయటపడ్డామని అన్నారు .జిల్లా కలెక్టరు వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,జిల్లా వ్యవసాయ శాఖజెడి షేక్‌హబీబ్‌భాషా,ఏయంసిచైర్మన్‌యస్.జ్యోతి అయ్యప్ప, బిజెపి నియోజకవర్గ కన్వీనరు శరణాల మాలతీరాణి, ఏడిఏ పి.ఉషా రాజు కుమారి,తహశీల్దారు వై.పూర్ణచంద్ర ప్రసాదు, యంపిడివో డి.రాజ్ మనోజ్,మండల వ్యవసాయ శాఖ అధికారి యన్.ప్రవీణ్, వివిధ శాఖలు అధికారులు,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రెవిన్యూ,సచివాలయఉద్యోగులు,రైతులు,గ్రామ పాల్గొన్నారు.

## దేశ సమైక్యత,సమగ్రతకు కృషి

మొదటిపేజి తరువాయి

భారీ మంత్రిత్వ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరందేశఐక్యత,సమగ్రతను కాపాడేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ, మంత్రిత్వ శాఖ ఉద్యోగుల అందరితో కలిసి శ్రీనివాస వర్మ జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ సమైక్యతకు చేసిన అపారమైన కృషిని కొనియాడారు. దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 'రాష్ట్రీయ ఏక్తా దివస్'ను నిర్వహించడం అభినందనీయమన్నారు. విభిన్న కులాలు, మతాలు, సంస్కృతులు ఉన్న మనదేశం ఏకతాటిపై నిలవడానికి కారణం జాతీయ సమైక్యత అనే భావనే అని ఆయన పేర్కొన్నారు. వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గంలో, ఐక్యతను పటిష్టం చేస్తూ, 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' నిర్మించడానికి మనమంతా కృషి చేయాలన్నారు. ఐక్యతా మూర్తి స్ఫూర్తితో, వికసిత భారత్ లక్ష్య సాధనలో ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని శ్రీనివాస వర్మ పిలుపుచ్చారు.

## ప.గో.జిల్లా పోలీసులకు కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ స్పెషల్ ఆపరేషన్ అవార్డు

మొదటిపేజి తరువాయి

పశ్చిమ గోదావరి పోలీసులు అత్యంత నిపుణతతో ఛేదించారు.జిల్లా ఎస్పీనయీామ్ అస్మీనేతృత్వంలో,అడిషనల్‌ఎస్పీ భీమారావు,భీమవరం డీఎస్పీజయసూర్య,ఉండి ఎస్ఐ నాసిరుల్లా,వారిబృందం ఆధారాలను సమగ్రం గా సేకరించి, కేసు మిస్టరీని ఛేదించారు. చివరకు ప్రధాన నిందితుడు శ్రీధర్ వర్మను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి కేసును పూర్తి స్థాయిలో ఛేదించారు. –దేశ స్థాయిలో గుర్తింపు –ప్రతి సంవత్సరం కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ జాతీయ ఏకతా దినోత్సవం సందర్భంగా సమాజ భద్రత, న్యాయ వ్యవస్థ బలోపేతం, సాంకేతిక నైపుణ్యం చూపిన ప్రత్యేక ఆపరేషన్లకు ఈ అవార్డును ప్రకటిస్తుంది. ఈ ఏడాదిఆగౌరవంఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి పోలీసులకు లభించడం రాష్ట్రానికి గర్వకారణమైంది.గతంలో రాష్ట్రస్థాయిలో పలు పురస్కారాలు అందుకున్న భీమవరం డివిజన్ పోలీస్ బృందం ఇప్పుడు జాతీయస్థాయి అవార్డుతో మరింత ప్రతిష్ఠను తెచ్చుకుంది. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ ఘనతను అభినందిస్తూ, జిల్లా పోలీస్ శాఖ నిబద్ధత, కృషి దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురిపించిందని తెలిపారు.పశ్చిమ గోదావరి పోలీస్ బృందం సాధించిన ఈ జాతీయ గుర్తింపు భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ సేవలకు ప్రేరణగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

## పాము కాటుకు మహిళ మృతి





ఫైల్ ఫోటో

**కలిదిండి /కైకలూరు, మేజర్ న్యూస్** : పాము కాటుకు గురై మృతి చెందిన మహిళను చూసి కన్నీరు పర్వతం అయ్యారు. కలిదిండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సిద్ధ బత్తుల విజయ్ నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ ఈమెకు ఇద్దరు చిన్నారులు సంతానం ఉన్నారు. ఆ గ్రామంలో చిన్న బండికొట్టు నడుపుకుంటూ ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఇటీవల తుఫాను ప్రభావంతో చెట్ల పొదల్లో ఉండాల్సిన పాములు ఇళ్లలోకి స్వరపడుతున్నాయి.అదేక్రమంలోసాయంత్రం సమయంలో వడ్డీ కొట్టు లోకి కాలు పెట్టగా అక్కడ దాగి ఉన్న పాము ఒక్కసారిగా కాటు వేయడంతో హుటా హుటిన కలిదిండి హాస్పటలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కైకలూరు ప్రభుత్వ హాస్పటల్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ సమయానికి అందుబాటులో లేకపోవడంతో మహిళమృతి చెందిందని బంధువులు ఆరోపించారు.

# క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి : డి.ఎస్.పి రవిచంద్ర





జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని డి.ఎస్.పి రవిచంద్ర అన్నారు. స్థానిక విద్యావికాస్ విద్యాసంస్థల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణవైద్య శిబిరంను డి.ఎస్.పి ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ సౌజన్యంతో జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్,విద్యావికాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు దాసరి శేషు కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పి రవిచంద్ర మాట్లాడుతూ క్యాన్సర్ ను సకాలంలో గుర్తిస్తే ఆ వ్యాధి బారి నుండి బయట పడవచ్చన్నారు. తగిన సమయంలో వ్యాధి నిర్ధారణ చెయ్యకపోవడం వల్ల ఇది ప్రాణాంతకంగా మారు తుందన్నారు. వెనుకబడిన ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్, విద్యావికాస్ విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులకు పరీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ ఆర్.రత్నకుమారి,జోన్ చైర్మన్ కె.హను మంతరావు, జిల్లా క్యాబినెట్ మెంబర్ అల్లూరి సురేష్,మాజీ జోన్ చైర్ పర్సన్ మద్దిపాటి నాగేశ్వరరావు,పంతగాని వెంకన్న,కొండపల్లి పండు,గోరంట్ల విజయ రామరాజు,కాకర్ల వీరభద్రరావు, బవిరిశెట్టి మురళీ కృష్ణ,మేడిచర్ల రవి,ఖండవల్లి ఆశీర్వాదం, కొండేపాటి రామకృష్ణ,విద్యా వికాస్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాస రావు,బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 2న ఉమ్మడి జిల్లా సాఫ్ట్‌బాల్ పోటీల ఎంపికలు



కామవరపుకోట,మేజర్‌న్యూస్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్ మెన్ సెలక్షన్ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఈ నెల 2వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు జరుగు తాయి. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ సెలక్షన్స్‌లో పాల్గోవాలని జిల్లా సెక్రటరీ మళ్ళా ప్రతిమదేవి,ప్రెసిడెంట్ మిడతా రమేష్, ట్రెజరర్ మానవతా మూర్తి తెలిపారు.వచ్చే క్రీడాకారులు 3 ఫోటోలతో పాటు ఆధార్ కార్డు తీసుకొని రావాలని, ఎంపిక అయిన వారు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేసారు సెలక్షన్ వచ్చే క్రీడాకారులకు సందేహాలుంటే పీడీ ఎమ్ సుబ్బారావుని ఫోన్ నెంబర్ 9493339424 లో సంప్రదించాలని వారు తెలిపారు.

## ఎన్డీయే ప్రభుత్వ కోడ్‌ల మార్పుతో కార్మికులకు తీరని ద్రోహం




కామవరపుకోట మేజర్‌న్యూస్: దశాబ్దాలుగా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా మార్చి లక్షల మంది కార్మికులకు తీరని ద్రోహం చేసిందని ఏఐటియుసి చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు, బికెఎమ్‌యు నాయకులు ఉమ్మడి లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం కామవరపుకోట చౌతనా సెంటర్లో టీవీఎస్ రాజు కొత్తూరు ముఠావర్కర్ సీనియర్ కార్యాలయం వద్దఉమ్మడి లక్ష్మీనారాయణ ఏఐటియుసిపతాకాలను ఆవిష్కరించారు. కొత్తూరులో జరిగిన కార్యక్రమానికి ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కోడిగంటి సోమరాజు,కామవరపుకోట సౌత్ నా సెంటర్లో సభకు మండల కార్యదర్శి జి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. 32 మంది ప్రాణాత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కును ఎన్డీయే ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బివి రాఘవులు, చలమాల శ్రీనివాసరావు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు,మారుబోయిన సత్యనారాయణ,మారం సత్యనారాయణ, కోతటి వెంకటేశ్వర రావు నల్లమోతుల అప్పన్న,బి.రాజా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం ఏర్పడిన
# మొట్టమొదటి సంఘం ఏఐటియుసి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఏలూరు నగర లాగుడు బండ్లు, జట్ల ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జలవాని సెంటర్ నందు జండా ఆవిష్కరణ, సభ యూనియన్ అధ్యక్షులు పుప్పాల కన్నాబాబు అధ్యక్షతన జరిగింది.ముందుగా ఏఐటియుసి పతాకాన్ని పికిషోర్ ఆవిష్కరించారు అనంతరం ఎఐటియుసి జిల్లా నాయకులు పి కిషోర్, పి కన్నబాబు లు మాట్లాడుతూ భారతదేశంలో కార్మికుల హక్కుల కోసం ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కంటే ముందు 1920 అక్టోబర్ 31న స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ ప్రథమ అధ్యక్షులుగా ఏఐటీయూసీని స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు.

భారతదేశంలో కార్మికులు నేడు అనుభవిస్తున్న 8 పని గంటలు మొదలుకొని, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాడ్యుటీ, బోనస్, వేతన ఒప్పందంతో సహ అనేక కార్మిక చట్టాలను ఏఐటియూసీ నాయకత్వంలో కార్మికులు పోరాడే సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పెచ్చెట్టి శ్రీను,కెఅప్పారావు, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ



జీలుగుమిల్లి ,మేజర్ న్యూస్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకుని జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ రన్ ఫర్ యూనిటీ పేరుతో యువకులతో రన్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్కిల్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు 50 మంది యువకులతో కిలోమీటర్ రన్నింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశంలోని సంస్థానాల విలీనం కోసం ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను తెలుసుకొని స్పూర్తి పొందాలని సూచించారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



కొయ్యలగూడెం రూరల్ ,మేజర్‌న్యూస్ : దేశంలో కార్మిక రంగాల నిర్మాణానికి దిశా నిర్దేశం చేసింది ఏఐటీయూసీ అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు పేర్కొన్నారు. స్థానిక ప్రధాన రహదారిపై ఉన్న వినాయకుని ఆలయం వద్ద ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు వెలగల నాని అధ్యక్షతన ఏఐటీయూసీ 106వ ఆవిర్భవ దినోత్సవ వేడుకను ముఠా కార్మికుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయరాజు మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఏఐటీయూసీ నిరంతరంఅనేక పోరాటాలు కొనసాగించి దని అన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, నినాదాలు పలికారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయక కార్యదర్శి లక్కు లక్ష్మణరావు, ఏఐటి యు సి ఉపాధ్యక్షుడు బొబ్బర చిట్టిబాబు, పులపాకుల దుర్గారావు, ఎస్ గిరి, కే నాగరాజు, డి వరప్రసాద్, ఏ రాజశేఖర్, వెలగల రామారావు, మట్టా రామకృష్ణ, రాంబాబు, ముప్పిడి అశోక్, తోర్లపాటి అర్జున్, అయినపర్తి మహేష్, బొబ్బర రాము, ముప్పిడి గంగాధర రావు, గనియ్య, బొబ్బర రమేష్, శివ, పూసల మోజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ గొంతుక ఏఐటియుసి




– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

ఏలూరు,మేజర్ న్యూస్ : కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక గొంతుకగా ఏఐటియుసి నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం వివిధ ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. 16వ డివిజన్ నందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ వద్ద అధ్యక్షులు తమ్మిశెట్టి రమణయ్య, ఏరియా కార్యాలయం వద్ద దేగా ప్రభాకర్ ఏఐటియుసి పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేగా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో కార్మిక సంఘాల నిర్మాణానికి దిశ నిర్దేశం చేసింది ఏఐటియుసి అన్నారు.దేశంలో ఏఐటీయూసీ ఆవిర్భవించి 105 సంవత్సరాలు పూర్తి చేసుకుని 106వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కులాలకు మతాలకు అతీతంగా కార్మికులందరూ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు.

సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా,కార్యవర్గ సభ్యులు మావూరి విజయ,కొండేటి బేబీ,బళ్ల కనకదుర్గారావు, ది ఏలూరు ఆటోమొబైల్ ఆల్ ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి కేశవరావు, కార్యదర్శి బొండాడ హరి నారాయణ మూర్తి,అబ్దుల్ ఆసిఫ్,మరకాల సందీప్,బందారు రమేష్,బోసేట్టి పవన్ కుమార్, మేకల శివకుమార్,మోరు చెన్నకేశవ,మోరు అమర్నాథ్, 16వ డివిజన్ నందు శాఖ కార్యదర్శి కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మీ,జుజ్జువరపు సురేంద్ర, శేఖర్,ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ సభ్యులు ఆదినారాయణ, శ్రీను,ఎర్రయ్య, వేముల వెంకటేష్,లక్ష్మణ,అబ్రహం, బక్కయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఎం చింతకాయల బాబురావు అంతిమయాత్ర




**- పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు**

**- ఆశ్రం ఆసుపత్రికి భౌతికకాయం అప్పగింత**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : సిపిఎం ఉద్యమ నేత చింతకాయల బాబురావు అంతిమయాత్ర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సిపిఎం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సిఐటియు, అంగన్వాడి, యూటీఎఫ్, ఉద్యోగ, కార్మిక సంఘాలు, అభిమానులు కార్యకర్తలు ఆధ్వర్యంలో చింతకాయల బాబురావు అంతిమయాత్ర తాడేపల్లిగూడెం లోని ఆయన గృహం వద్ద నుండి భారీ ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బాబురావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకాయల బాబురావు మరణం సీపీఎం పార్టీకి తాడేపల్లిగూడెం ప్రాంతానికి, కార్మికులకు తీరనిలోటు అని అన్నారు. చికిత్స కోసం గురువారం రాజమండ్రి ఆసుపత్రికి వెళ్లి అస్వస్థకు లోనే ఆయన ప్రాణాలను కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఒక సామాన్య కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించి కార్మిక నాయకుడిగాను, సిపిఎం జిల్లా కార్యదర్శిగా,రాష్ట్ర కమిటీ సభ్యులుగా పార్టీలో అనేక హోదాలలో పనిచేసి గొప్ప కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగారన్నారు. కార్మికు ఉద్యమాలలోనూ రైతు పోరాటాలను అలుపెరుగని పోరాటాలు చేసి తన తుది శ్వాసను విడిచారన్నారు. ఆయన లేని లోటును ఇక్కడున్న కార్మిక నాయకులు రైతు నాయకులు పార్టీ కార్యకర్తలు పూడ్చవలసిన అవసరం ఉందన్నారు. బాబు రావు కుటుంబ సభ్యులు ఆయన భార్య శ్రీదేవి ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రముఖ కార్యకర్తగా, నాయకురాలుగా సేవలందిస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జేఎన్వి గోపాలం మాట్లాడుతూ కామ్రేడ్ బాబురావు మరణం పార్టీకి తీరని లోటని కమ్యూనిస్టులంటే జీవించినప్పుడు మాత్రమే కాకుండా మరణించిన తర్వాత కూడా ప్రజలకు సేవలు అందిస్తారని అందుకు నిదర్శనంగా ఆయన భౌతిక గాయాన్ని కుటుంబ సభ్యులు పార్టీ సలహా మేరకు వైద్య విద్యార్థులు ప్రయోజనార్థం ఏలూరు ఆశ్రమ ఆసుపత్రికి అందజేస్తున్నామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్స్ చింతకాయల బాబురావు అంతిమయాత్ర ఆయన స్వగృహం నుండి అంతిమయాత్ర ర్యాలీ డిఎస్ చెరువు, శేష్మహల్ రోడ్డు,ఓవర్ బ్రిడ్జి మీదగా ఏలూరు బస్టాండ్ కు చేరి అక్కడనుండి అంబులెన్స్ ద్వారా ఆయన భౌతిక కాయాన్ని ఏలూరు ఆశ్రమ ఆసుపత్రికి తరలించడం జరుగుతుందన్నారు. సిపిఎం, సిపిఐ నాయకులు కార్యకర్తలు, అంగన్వాడీలు మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు కార్మికులు యుటిఎఫ్ ఉద్యోగులు అభిమానులు యు ర్యాలీలో పాల్గొని బాబురావు అమర్ రహే అంటూ నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, జయరామ్, దడాల సుబ్బారావు, మంతెన సీతారాం,కె.ప్రభాకరరెడ్డి, సిఐటియు రాష్ట్ర నాయకురాలు బేబీ రాణి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, జిల్లా కార్యదర్శి జే ఎన్ వి గోపాలన్, పి.వి.ప్రతాప్, కేతా గోపాల్, బి.వాసు దేవరరావు, కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.రాజా రామోహన్ రాయ్, జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, సిఐటియు పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను సిపిఎం కార్యకర్తలు, సిఐటియు పట్టణ అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుపాను బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం



**- ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**

**తణుకు,మేజర్ న్యూస్** : ఇటీవల మొంథా తుపాను కారణంగా ఇబ్బందులు పడిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం తణుకు పట్టణంలోని ఇరగవరం కాలనీకు చెందిన 30 మల్లికాసుల కుటుంబాలకు పది కిలోల బియ్యంతోపాటు నిత్యావసరాలను ఎమ్మెల్యే రాధాకృష్ణ పంపిణీ చేసి మాట్లాడారు. మొంథా తుపాను ప్రభావం ఉంటుందుని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజలతోపాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. అయితే ఇటీవల తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి రాలేని సుమారు 30 కుటుంబాలకు నిత్యావసరాలను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పునరావాస కేంద్రంలో తలదాచుకున్నవారికి ప్రభుత్వం రూ.3 వేలు చొప్పున ప్రకటించిందని గుర్తు చేశారు. తణుకు నియోజకవర్గంలో సైతం నిరంతరం అందుబాటులో ఉంటూ అధికార యంత్రాంగం, కూటమి నాయకులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారని అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు,కూటమి శ్రేణులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీపీ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు కృషి





**- ట్రేస్ ఇండియా చైర్మన్ దిడ్ల ఆంజీలో, జర్మనీ ప్రతినిధి ఫ్రాన్సిస్ వెల్లడి**

**ఏలూరు రూరల్, మేజర్ న్యూస్** : వైఎస్ఆర్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ దిడ్ల ఆంజిలో, జర్మనీ దేశము నుండి వచ్చిన ఫ్రాన్సిస్ సందర్శించి పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి పర్యవేక్షించారు. ముఖ్యంగా పాఠశాలకు అత్యంత అవసరమైన గ్రౌండ్ పూడిక చేసి, లెవెల్ చేయటం గురించి పరిశీలించారు.జర్మనీ నుంచి వచ్చిన ఫ్రాన్సిస్ తన తల్లి మార్టీనా ( ఇంజనీర్ అండ్ సోషల్ వర్కర్ )తో మాట్లాడి పాఠశాలకు అవసరతలు తీర్చటం గురించి ప్రయత్నిస్తానని తెలిపారు.అదేవిధంగా ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ దిడ్ల ఆంజిలో తప్పనిసరిగా పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తానని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె. చిట్టి లక్ష్మి , సీనియర్ ఉపాధ్యాయని పి.లక్ష్మి ,ఏపీ ఎస్టిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జీ.జే.ఏ. స్టీవెన్, కిరణ్ కుమారి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్ పర్సన్‌గా దుర్గా పార్వతి బాధ్యతలు స్వీకారం



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్** : చింతలపూడి ఎఎంసి చైర్ పర్సన్‌గా చీదరాల దుర్గా పార్వతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దుర్గా పార్వతి మాట్లాడుతూ ఎమ్మెల్యే రోషన్ కుమార్ సహకారంతో మార్కెట్ యార్డ్ ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చీదరాల మధుబాబు,మార్కెట్ యార్డ్ సిబ్బంది.కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. పలువురు చైర్ పర్సన్ దుర్గా పార్వతి,మధు బాబును అభినందించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుక

**- టిటిడి బోర్డు నుండి ఎమ్మెస్ రాజును తొలగించాలి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : మండలంలోని దర్భ గూడెంలో స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భగవద్గీత పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరం అన్నారు. హిందువులందరినీ కించపరిచే విధంగా ఆయన మాట్లాడిన మాటలకు బిజెపి మండల కమిటీ తీవ్రంగా పరిగణిస్తుంది అని పేర్కొన్నారు. భగవద్గీత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెస్ రాజును తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నుంచి తక్షణం తీసివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు చాట్రాతి లీలా ప్రసాద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండపల్లి దుర్గాప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మండల బిజెపి ఉపాధ్యక్షులు బి.ఎస్.వి. ప్రసాద్ రెడ్డి, మండల కార్యదర్శి పులగం సుబ్బారెడ్డి,ఊకా సూర్యచంద్రరావు, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, అలవాల కోటిరెడ్డి, సోమిరెడ్డి, కేతిరెడ్డి రాజకుమారి,పరెడ్డి దేవి,నాగలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ వీరాంజనేయులుకు ఘన సన్మానం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఇంచార్జి చైర్ పర్సన్ ముప్పిడి వీరాంజనేయులును శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్లు అందరూ ఘనంగా సన్మానించారు.

ఈరోజు జరిగిన సమావేశంనకు చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,వైస్ చైర్ పర్సన్ కంచర్ల వాసవి రత్నం హాజరు కాకపోవడంతో రెండవ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు అధ్యక్ష స్థానాన్ని అలంకరించి సమావేశాన్ని పారదర్శకంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ నగర పంచాయతీ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందిన తర్వాత ప్రథమంగా గత పది సంవత్సరాల కాలంలో మున్సిపల్ చైర్మన్ స్థానంలో ఎస్సి కులానికి చెందిన కౌన్సిలర్ అశినులై సమావేశాన్ని నిర్వహించచడం ఇదే ప్రథమం.ఈ సందర్భంగా వైసిపి, టిడిపి,జనసేన కౌన్సిలర్లు తో సహా మున్సిపల్ కమిషనర్ కె.వెంకట రమణ కూడా ఇన్చార్జ్ మున్సిపల్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు ను ఘనంగా సన్మానించారు. తనకు జరిగిన ఈ సన్మానంకు ముప్పిడి అంజి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాని మోడీ సారధ్యంలో ఉక్కు రంగం అభివృద్ధి

**– కేంద్ర మంత్రి వర్మ తో స్వీడన్ దేశ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి సారా మోడిగ్ భేటీ**

**న్యూఢిల్లీ/భీమవరం, సూర్య బ్యూరో** : భారత ప్రధాని నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ ఉక్కు రంగం వృద్ధి చెందుతోందని, 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ముడి ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఢిల్లీలోని ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మతో స్వీడన్ దేశ ఇంధనం,వ్యాపారం,పరిశ్రమలశాఖ సహాయ మంత్రి సారా మోడిగ్ సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తక్కువ-కార్బన్ ఉక్కు సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన భారతదేశం-స్వీడన్ లీడ్ ఐటి కార్యక్రమాన్ని శ్రీనివాస వర్మ ప్రశంసించారు. భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం స్వీడన్ ప్రభుత్వ స్వీడిష్ ఎనర్జీ ఎనర్జీ మద్దతుతో ఈ కార్యక్రమం అమలవుతోంది. ఈ ప్రణాళికలో కార్బన్ క్యాప్చర్, హైడ్రోజన్ ఆధారిత ఐరన్ తయారీ, తక్కువ-గ్రేడ్ ఐరన్ ఓర్ ను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి కీలక అంశాలపై ఉమ్మడిగా పనిచేస్తున్నాయి. ఈ కీలక సమావేశంలో స్వీడన్ మెటలర్జికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా మధ్య పరిశోధన సహకారాన్ని విస్తరించాలని భాగస్వామ్యంలో పనిచేయాలని నిర్ణయించారు. తద్వారా వినూత్న ఉక్కు



సాంకేతికతను అభివృద్ధి చేయడం ద్వారా పరిశ్రమ సామర్థ్యాన్ని నైపుణ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేయనున్నారు. ప్రధాని మోడీ దిశా నిర్దేశంతో విదేశాల నుండి ఉక్కు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి స్థానిక పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యం పెంపుదలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భారతదేశంలో స్వీడన్ రాయబారి జాన్ థెస్లెఫ్,వాతావరణం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జోనాస్ ఓర్టక్విస్ట్ నాయకత్వంలో స్వీడిష్ ప్రతినిధి బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : మండలంలో తుఫాన్ ప్రభావిత వరి పొలాలను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పేరంపేట గ్రామంలో వరి పంట పొలాలను సందర్శించారు. ఎమ్మెల్యే తోపాటు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు. మొంథా తుఫాను ప్రభావంతో వరి పంటలు నేలకొరిగిన పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ రైతులతో మాట్లాడి వారి పంట నష్టాన్ని అర్థం చేసుకున్నారు. పంట నష్టాలను,వాటి తీవ్రతను బట్టి అంచనా వేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదే శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయిన ప్రతి రైతు కు ప్రభుత్వం అండగానిలుస్తుందని న్యాయపరమైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతేకాకుండా తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవటంలో ప్రభుత్వం ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా కాపాడు కోగలిగామని, తుఫానును ఎదుర్కొనడంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయడంతో నష్టపరిహారాన్ని తగ్గించుకోగలిగామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు,పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, నాయకులు రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు,పేరంపేట టిడిపి నాయకులు గోలి రామకృష్ణ రెడ్డి,పంపన పాపయ్య,ఏఎంసి డైరెక్టర్ ఇంద్రాణి పద్మ,అగ్రికల్చర్,రెవెన్యూ అధికారులు,కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ





మొగల్తూరు, నరసాపురం రూరల్, మేజర్ న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను శుక్రవారం పీఎం లంక,పేరుపాలెం, పాతపాడు గ్రామలలో ప్రభుత్వం విప్ బొమ్మిడి నాయకర్ , మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ,టిడిపి ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావిత కుటుంబాలతో పాటు, తుఫాను కారణంగా వేట నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూడా బియ్యం, కందిపప్పు, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, తుఫాను ప్రభావిత ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, బాధిత కుటుంబాల పునరావాసం కోసం అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసి రాజు ,తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ,రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు,జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు,ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, గుబ్బల నాగరాజు, వలవల నాని, సిరిగినీడి రాజ్యలక్ష్మి ,నిప్పులేటి తారకరామారావు, వాతాడి కనకరాజు,బందెల రవీంద్ర, వట్టిప్రోలు సతీష్ ,శ్రీరామ్ గణేశ్వ,వనమాల శ్రీను,దొంగ సత్యనారాయణ,ఇంటి మురళి, మెడిది ప్రభాకర్, దేశినీడి గంగాధర్,మేలం బన్ను,తిరుమాని లక్ష్మీ నరసింహా మూర్తి జనసేన టిడిపి బిజెపి నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నెక్స్ట్ లెవెల్ మెన్స్ వేర్ వస్త్ర దుకాణం ప్రారంభం



**జంగారెడ్డి గూడెం ,మేజర్ న్యూస్:** వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు అందించి, వస్త్ర వ్యాపారం లో పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో శుక్రవారం నెక్స్ట్ లెవెల్ మెన్స్ వేర్ వస్త్ర దుకాణాన్ని ఎమ్మెల్యే రోషన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. షాప్ యజమాని వంగపండు దుర్గా ప్రసాద్ స్వాగతం పలికారు. దుకాణంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను చూపించారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ ప్రెసిడెంట్ పరిమి సత్తిపండు షోరూంలో సందడి చేశారు. టి షర్ట్ వేసుకున్న సత్తిపండు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు కొండ్రెడ్డి కిషోర్,రావూరి కృష్ణ, జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,తదితరులు పాల్గొన్నారు.

## మనోధైర్యాన్ని కల్పించి మహిళకు సహాయం చేసిన దాత ఎమ్మెల్యే ' చిర్రి '



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : ప్రమాదంలో భర్తను కోల్పోయి ముగ్గురు ఆడపిల్లల బాధ్యతలను మోస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తూ పిల్లల ఆలనా పాలన చూడలేక కుటుంబం భారమై ఆత్మహత్య చేసుకోవాలని తలచిన ఓ మహిళ పరిస్థితి తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చిర్రి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి ఆ మహిళకు ఓదార్పుగా నిలబడి మానవత్వాన్ని చాటుకున్నారు. బుట్టాయిగూడెం మండలం చెంచుగూడెం గ్రామానికి చెందిన తెల్లం స్వాతి ప్రమాదంలో భర్తను కోల్పోయింది. ముగ్గురు ఆడపిల్లలని కుటుంబ పరిస్థితి అధ్వానంగా ఉండని కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితుల్లో ఉన్నానని శుక్రవారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయానికి వచ్చి తన ఆర్థిక పరిస్థితిని శాసనసభ్యులు బాలరాజు కు వివరిస్తూ బోరున విలపించింది. పిల్లలను బాగా చదివించాలని ఏ అవసరమైన తనను సంప్రదించవచ్చు అని సూచించారు. తన కుటుంబ పరిస్థితి తెలుసుకొని అండగా నిలిచిన ఎమ్మెల్యే బాలరాజుకు ఆ మహిళ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## దేశ సమైక్యతకు పటేల్ ఎనలేని కృషి : ఆర్డీవో దాసిరాజు




**నర్సాపురం, మేజర్ న్యూస్** : దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లో అనేక సంస్థానాల విలీనానికి, దేశాన్ని సమైక్యంగా చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేషమైన కృషి చేశారని ఆర్డీవో దాసిరాజు అన్నారు. శుక్రవారం వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఏకతా దివాన్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సూర్య కాలేజ్ వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో రాజు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో తొలి హోమ్ మినిస్టర్గా పటేల్ కొనసాగారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.యాదగిరి టౌన్ ఎస్ఐలు ముత్యాలరావు, జయలక్ష్మి,సిబ్బంది నాగరాజు, శ్రీను, వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప.గో.జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ



**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ.వి.ఎఫ్) పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడిగా పెనుగొండ గ్రామానికి చెందిన ప్రముఖ వైశ్య నాయకుడు గ్రంధి లక్ష్మీనారాయణ (రాము) నియమీతులయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి గొంట్లమోహనరావుల చేతుల మీదుగా గ్రంధి రాము నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రంధి రాము మాట్లాడుతూ 'ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం, ఐకమత్యం కోసం నిత్యం కృషి చేస్తాను. సమాజంలోని యువతను సేవామార్గంలో నడిపించడమే నా ప్రధాన లక్ష్యం"అని తెలిపారు. సభ్యులు, అభిమానులు, జిల్లా స్థాయి నాయకులు అందరూ ఆయనను అభినందించారు. పెనుగొండ మండలంలో సేవాస్ఫూర్తి, నాయకత్వ గుణాలు కలిగిన గ్రంధి లక్ష్మీనారాయణ (రాము) అనేక సామాజిక, సేవా, వృత్తి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజా సేవలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ప్రస్తుతం ఆయన పెనుగొండ మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, పెనుగొండ మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్ మిత్ర చార్టర్ అధ్యక్షుడు, పశ్చిమ గోదావరి జిల్లా మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాసవి సేవా సమితి కార్యదర్శి,అలాగే డబ్ల్యూ ఏ ఎం పశ్చిమ గోదావరి జిల్లాఖజానాదారుగాకూడా వ్యవహరిస్తున్నారు. అదనంగా ఎస్.వి.కె.పి ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల సంఘం సభ్యుడిగా గ్రంధి రాము సమాజాభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన సేవా తత్వం, నాయకత్వ నైపుణ్యం వలన ప్రజల మన్ననలు పొందుతున్నారు.గ్రంధి లక్ష్మీనారాయణ (రాము) ఐ.వి.ఎఫ్ ద్వారా ఆర్యవైశ్యుల ఐకమత్యానికి, అభివృద్ధికి ముందుండి సేవలందించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నారు.

# రాజ్ ట్రస్ట్ చైర్మన్ రాజ్ కుమార్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు





**భీమవరం,నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పేదప్రజలకు నిరంతరం అనేక రూపల్లో సేవలు అందిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలి అనే సంకల్పముతో వందలాది మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నరాజ్ ట్రస్ట్ చైర్మన్ గంటా రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్బంగా శుక్రవారం భీమవరంలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర దళిత సంఘాల అధ్యక్షులు గంటా సుందర్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆయన అభిమానులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.నరసాపురం నియోజకవర్గ మాలల ఐక్య వేదిక అధ్యక్షులు కాకిలేటి ఆనంద్ కుమార్ (మధు),దళిత నాయకులు కాటం చంటి, మైలే వీర సింహ, తోట చిట్టి బాబు,పిట్టా రామారావు,తోట చంద్ర శేఖర్, తోట నాగుర్, మైలే తేజ,వేగి రాజు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. అయన పుట్టినరోజు సందర్బంగా వృద్ధులకు, వికలాంగులకు, లెప్రసి వారికి, కెన్సర్ వ్యాది కలవారికి సుమారు మూడు వందల మందికి ఫెన్సన్లు అంద చెసి అందరికి భోజనాలు ఏర్పాటు చేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** నిశ్చితార్థ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.

టీ నర్సాపురం మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు కుమారుడి నిశ్చితార్థం వేడుక తాడేపల్లిగూడెం లోని శ్రీ బొలుసులమ్మతల్లి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వేడుకలో నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. వీరితోపాటు కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్,కోనా కుమార్ నాయుడు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ





**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండలంలో పరింపుడి గ్రామంలో ముందా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన వరి పంట పొలాలను బాలరాజు శుక్రవారం వ్యవసాయ శాఖ ఏడి బుజ్జిబాబు,మండల వ్యవసాయ శాఖ అధికారి పోసా రావులతో, కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఐదు రోజులుగా తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండడంతో పంటలు నష్టపోయిన రైతులను, ఇల్లు కూలిపోయిన ,ఆస్తి నష్టం జరిగిన తక్షణమే స్పందించి నష్టపరిహారాన్ని కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో 50 కుటుంబాలకు మూడు వేల రూపాయల చొప్పున నగదు, 25 కేజీలు బియ్యం , నిత్యవసర వస్తువులు, కూరగాయలు,పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.పోలవరం నియోజకవర్గంలో 1700 ఎకరాల పంట నష్టం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం, నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట రవి,టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, పట్టణ జనసేన అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్,తాసిల్దార్ నాగరాజు,ఎంపీడీవో కిరణ్ కుమార్, ఎంఈఓ సురేష్ బాబు,పిఆర్ ఏ ఈ సురేష్, ఎలక్ట్రికల్ ఏ ఈ రామారావు, హార్టికల్చర్ ఏవో దిరాజ్ లక్ష్మణ్, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాసన్, వ్యవసాయ శాఖ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ర్యాలీ




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అద్నాన్ నాయమ్ అస్మీ ఉత్తర్వులు మేరకు, డిఎస్పి విశ్వనాథ్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం పోలీస్ ఐ ల్యాండ్ వద్ద రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ మాట్లాడుతూ భారతదేశంలో సంస్థానాల విలీనంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం తోపాటు దేశ ప్రజల సంక్షేమం కోసం సాంఘిక ఉద్యమాలు చేశారన్నారు. దేశ విభజన సమయంలో అల్లర్లను అణచివేశారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణ, రూరల్ సిఐలు బోనం ఆది ప్రసాద్, రవికుమార్, ఎస్సైలు బాదం శ్రీనివాస్, నాగరాజు, ఎమ్మార్వో సునీల్ కుమార్, సోమరాజు స్వామీ, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** భారత్ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వడలి వివేకానంద సర్కిల్ వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమం భారతీయ జనతా పార్టీ పెనుగొండ మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నాగూర్ మాట్లాడుతూ "స్వాతంత్ర్యం వచ్చిన సమయానికి దేశంలో 565 సంస్థానాలు ఉన్నప్పటికీ, సర్దార్ వల్లభభాయ్‌పటేల్ వీరత్వం, దూరదృష్టి, రాజకీయ నైపుణ్యంతో వాటిని దేశంలో విలీనం చేశారు. ఆయన చొరవతో హైదరాబాద్, జూనాగడ్,కాశ్మీర్‌మినహా అన్ని ప్రాంతాలు భారతదేశంలో కలిశాయి.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఉప్పలపాటి చంటి, జనసేన నాయకులు ముత్యాల వెంకట సురేష్, వీధి శీను,బిజెపినాయకులు బొబ్బిలి సత్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు, స్వామి వివేకానంద యూత్ సభ్యులు పాల్గొని సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# టిడిపి కుటుంబ సభ్యులకు రూ.15 లక్షలు ప్రమాద బీమా అందించిన బాబ్జి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు ఆర్థిక భరోసా లాంటిదని తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ వలవల బాబ్జి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుని యాక్సిడెంట్లుతో మరణించిన కుటుంబాలకు ప్రమాద బీమా 15 లక్షల రూపాయలు పార్టీ తరఫున వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. రూరల్ మండలం పెద్ద తాడేపల్లి గ్రామం పోలిశెట్టి అజయ్ కుమార్ బాబు కుటుంబానికి 5 లక్షల రూపాయలు, పెంటపాడు మండలం పెంటపాడు గ్రామం దారం గంగాధర్‌రావు కుటుంబానికి 5లక్షల రూపాయలు, 25వ వార్డు షేక్ మస్తాన్ కుటుంబానికి 5లక్షల రూపాయలు చెక్కులను వలవలు బాబ్జి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, కిలపర్తి వెంకట్రావు, పరిమి రవికుమార్, పట్నాల రాంపండు, పోతుల అన్నవరం, గురుజు సూరిబాబు, ముత్యాల సత్యనారాయణ, ఆకాశపు స్వామి, పరిమి సురేష్, ముప్పిడి రమేష్, దాట్ల జగన్నాథరాజు, దొడ్ల బాలాజీ, ముత్యాల శ్రీనివాస్, వీర్ల సత్యనారాయణ, పూడి బాలాజీ, వర్రీ విజయ్, ఈదుపల్లి వాసు,మల్లిక్, శ్రీరాముల నాగేశ్వరరావు, లింగంపల్లి స్వాతి,దల్లై తిరుమలరావు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి






**– ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్,డి.ఎస్.పి శ్రావణ్ కుమార్**

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని కైకలూరు టౌన్, రూరల్ పోలీసుల సౌజన్యంతో స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్ నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ఆటో వర్కర్స్ పలు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరు బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు డా. కామినేని, శ్రీనివాస్ డి.ఎస్.పి శ్రావణ కుమార్ తో కలిసి శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు అన్ని శాఖల కన్నా కీలకమైన శాఖ పోలీస్ శాఖ ఎన్నో త్యాగాలు చేస్తూ మన కోసం మన కుటుంబాల కోసం గస్తీకాస్తుంటారు. ఈ నెల 27, 28 తేదీలలో సంభావించిన మొంథా తుఫాన్‌లో పోలీస్ సోదరుల విధులు నిర్వహించిన తీరు ప్రశంసనీయమనివారి సేవలను కొనియాడారు. డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని ఆపదలో ఉన్న ఎంతోమంది జీవితాలలో వెలుగును నింపే అవకాశం ఉంటుందన్నారు. రూరల్ సీఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన ఎంతోమంది అమరవీరుల త్యాగాలను స్మరించుకోవటం అభినందనీయమని అన్నారు.

ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని అటువంటి వారిని గుర్తించి వారికి గుర్తింపు కార్డును అందిస్తామని భవిష్యత్తులో వారికి ఏదైనా బ్లడ్ బ్యాంక్‌ల ద్వారా సహాయం అందించడానికి గుర్తింపు కార్డు ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భర్తతో పాటు భర్త అన్నతోనూ కాపురం చేయాలట !

**– కొడలికి అత్తమామల వేధింపులు – జంగారెడ్డిగూడెంలో దారుణం**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** భర్తతో పాటు భర్తఅన్న తోనూ కాపురం చేయాలని భర్త తల్లితండ్రులు యువతికి వేధింపులు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన రంజిత్ కుమార్, పోలవరానికి చెందిన యువతిని వివాహం చేసుకున్నారు. వివాహం సమయంలో భారీగానే కట్నం తీసుకున్నారు. అయితే రంజిత్ అన్నకు పిల్లలు లేకపోవడంతో భర్తతో పాటు బావతోనూ కాపురం చేయాలని అత్తమామలు వేధిస్తున్నారని, అంగీకరించక పోవడంతో గదిలో బంధించారని యువతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. స్థానికులు,మహిళా సంఘాల నాయకులు నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు

## జిన్నూరు గ్రంధాలయమునకు ఇన్వెర్టర్ బహూకరణ




**పోడూరు,మేజర్ న్యూస్:** మండలంలో జిన్నూరు గ్రామం నందుగల శ్రీ సీతా రామ రాజు విజ్ఞాన ప్రభా లైబ్రరీ,శాఖ గ్రంధాలయం అభివృద్ధి కమిటీ వారు దాతల నుండి విరాళాలు వసూలు చేయుటకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జిన్నూరు వాస్తవ్యులు, ప్రస్తుతం భీమడోలు మండల విద్యాశాఖ అధికారి 2గా పని చేయుచున్న అయినపర్తి భాస్కర్ కుమార్,వీరి తండ్రి వెంకట హనుమంత రావు జ్ఞాపకార్థం ఇరవై వెల రూపాయలు విలువైన ఇన్వెర్టర్ బాహూకరించిరి. కరెంట్ లేని సమయం లో పాఠకులు చదువుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుచున్నారు. ఇన్వెర్టర్ వల్ల ఆ ఇబ్బందులు తొలగి పోయాయని చదువరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నగదు రూపంలో సొసైటీ అధ్యక్షులు దేవల్ల ప్రసాద్ బ్రదర్స్ ఇరవై వేల రూపాయలు,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మత్స సూర్య నారాయణ రాజు పది వేల రూపాయలు,టిడిపి గ్రామ అధ్యక్షులు పెన్మత్స కాశీ విశ్వనాథ రాజు,గోపాల కృష్ణం రాజు 10 వేల రూపాయలు అందచేసారు.. ఇన్వెర్టర్ ఏర్పాటు కార్యక్రమంలో పాలకొల్లు ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మత్స సూర్య నారాయణ రాజు,కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బూడి కృష్ణ, సహాయ కార్యదర్శి ఆచంట సాయి రామ్, గ్రంథ పాలకురాలు బత్తుల జోగా రత్నం, టిడిపి గ్రామ అధ్యక్షులు పెన్మత్స కాశీ విశ్వ నాద రాజు, వల్లూరు నాగ వర ప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు టిడ్కో గృహాల వద్ద చెత్త తొలగింపు

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పెంకిల్లపాడు టిట్కో గృహాల సముదాయంలో పిచ్చి మొక్కలు తొలగిస్తున్నారు, ఏపుగా ఎదిగి పిచ్చి మొక్కల వల్ల గృహాలలోకి పాములు వస్తున్నాయని నివాసితులు మంత్రి రామా నాయుడుకు మొర పెట్టుకోగా ఎట్టకేలకు రెండు జెసిబి లను పెట్టి పిచ్చి మొక్కలు తొలగించే ప్రక్రియ మొదలుపెట్టారు, దీంతో నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు.



## ప్రత్యేక పారిశుధ్ధ్య పనులను పరిశీలించిన సీఈఓ



**లింగపాలె,మేజర్‌న్యూస్:** లింగపాలెం మండలంలోని ధర్మాజీగూడెం గ్రామ పంచాయతీని శుక్రవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీహరి పరిశీలించి తగు సూచనలు చేశారు. మొంథ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బ్లీచింగ్ చల్లుట, మురుగు కాలువలు, త్రాగునీటి ట్యాంకులు శుభ్రం చేయించుట, చెత్త కుప్పలను తొలగించుట, దోమల మందు ఫాగింగ్ చేయించుట మొదలగు తదితర పనులను చేపట్టారు. గ్రామ ప్రజలను కలిసి పారిశుధ్య పనులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పారిశుధ్యం ఆరోగ్య అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కే వాణి,డిప్యూటీ ఎంపీడీవో ఏ సుందరి, పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాస్, పంచాయతీ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలుపు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** కలుపు మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో వేదాంతపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో వేదాంతపురం గ్రామానికి చెందిన నూజేటి రాజు తండ్రి వెంకటరత్తయ్య, రాజు నాలుగు సంవత్సరాల నుండి చెడు వ్యసనాలకు అలవాటు అయ్యి, ప్రతిరోజు మద్యం సేవించి వచ్చి తన భార్యను,పిల్లలను తిడుతు,కొడుతూ ఉండటంతో భార్య రమాదేవి ప్రతిరోజు త్రాగి డబ్బులు ఇంటిదగ్గర ఇవ్వకుండా పాడు చేస్తున్నావని భర్త రాజును అడగగ శుక్రవారం ఉదయం తెల్లవారు జామున 5 గంటల సమయంలో పొలం వెళుతున్నాను అని చెప్పి వెళ్లి కలుపు మందు త్రాగడం జరిగిందని, కలుపు మందు తాగిన తన భర్తను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకు వెళగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని ఆమె ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## పాలకొల్లు మాంటిసోరిలో ఘనంగా ఏక్తా దివస్





పాలకొల్లు,మేజర్‌న్యూస్: భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని,లజపతిరాయ్ పేటలోని మాంటిసోరి స్కూల్, జూనియర్ కళాశాల ప్రాంగణంలో పట్టణ పోలీసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిని కుమార్, స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు , సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సెక్రటరీ, కరస్పాండెంట్ కె. వి. కృష్ణ వర్మ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఐక్యతకు,అఖండతకు, సమగ్రతకు చిహ్నమని, ఆయన జాతికి అందించిన సేవలు అనిర్వచనీయమని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకొల్లు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోలా రజిని కుమార్ మాట్లాడుతూ భారత మొట్టమొదటి ఉప ప్రధాని ,హెూంశాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత భారతదేశంలో అంతర్గతంగా, తమను తాము పాలించు కుంటున్న అనేకమైన రాజ్యాలను స్వతంత్ర భారతదేశంలో విలీనం చేయడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చిలుకూరు కుమార్,ఏఎస్ఐలు శివాజీ, మార్లింగం, టౌన్ పోలీస్ సిబ్బంది స్కూల్ ప్రిన్సిపాల్ కిషోర్, కళాశాల ప్రిన్సిపాల్ సాయి షణ్ముఖ్, అధ్యాపకులు,ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు,తదనంతరం పూలపల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఏకతా రన్ నిర్వహించారు.

## నష్ట పోయిన పొలమూరు వరి రైతులను ఆడుకోవాలి



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీవర్షాలకు, గాలులకు మండలంలోని పొలమూరు గ్రామంలో నష్టపోయిన వరి రైతులను ఆడుకోవాలని స్థానిక వ్యవసాయ సొసైటీ చైర్మన్ కండిబోయిన శ్రీనివాస్ కోరారు. శుక్రవారం గ్రామంలోని కూటమి నాయకులు వివేకవర్మ, తోరం వెంకన్న బాబు, విశ్వనాథం,గ్రామ వ్యవసాయ అధికారి భద్రపంటఒరిగిన,పాడైన ప్రాంతాల్లో పర్యటించి, నష్టం అంచనాకు అధికారులతో సహకరించారు.

## ఆధ్యాత్మిక వేత్త సిద్ధాంతం జాన్ మృతి



**పెనుగొండ,మేజర్‌న్యూస్ :** సిద్ధాంతం– పెద్దపేటకి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఫెయిత్ గాస్పెల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు గమిడి జాన్(74)బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆధ్యాత్మికమైన ప్రభువు సేవలో నిబద్ధతతో పనిచేసి,ఆచంట, నిడదవోలు, తణుకు, కొత్తపేట, పాలకొల్లు నియోజకవర్గం చుట్టుపక్కల ప్రాంతాలలో సిద్ధాంతం జాన్‌గా పేరు ప్రఖ్యాతలు పొందారు. ఈయన ప్రసంగాలు, ప్రార్థన సమావేశాల ద్వారా 55 సంవత్సరాలుగా అనేకమందిని ఆధ్యాత్మిక మార్గములో నడిపించి గ్రామం పేరుని ఇంటిపేరుగా కలిగి,పేదలకు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి సిద్ధాంతంజాన్‌ను పలువురు వ్యక్తులు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గము, పెనుగొండ,పెరవలి,తణుకు, పెనుమంట్ర, పోడూరు, పాలకొల్లు, మార్టేరు పంచ గ్రామ పాస్టర్స్ ఫెలోషిప్, స్థానిక క్రైస్తవ సంఘాలు, గ్రామస్తులు, కూటమి నాయకులు,వైసీపీ ప్రజాప్రతినిధులు జాన్ పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం క్రైస్తవ నాయకులు, విశ్వాసులు, గ్రామ ప్రజలు పాస్టర్ జాన్ పార్థివ దేహంతో ఊరేగింపు నిర్వహించి అంత్యక్రియలు శుక్రవారం స్వగ్రామంలో గోదావరి గట్టున క్రైస్తవ సంప్రదాయ పద్ధతులు నిర్వహించారు.

# రేపటి నుండి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నార్వే పర్యటన

**– 2 నుండి 8 వరకు పర్యటించనున్న భారత ఎంపీల బృందం**



**ఏలూరు/ఢిల్లీ,సూర్యబ్యూరో** : లింగ సమానత్వం,మహిళా సాధికారతపై ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆదేశ రాజధాని ఓస్లో లో నవంబర్ 2నుంచి 8వరకూ జరగబోయే సదస్సు, నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరవుతున్నారు. ఈ సదస్సుకు భారతదేశం తరఫున ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు ఎంపీల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. "నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్" ప్రోగ్రాంలో భాగంగా జరిగే ఈ పర్యటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ప్రతినిధి బృందం వారం రోజులపాటు నార్వే లోని ఓస్లో, ట్రోంసో నగరాల్లో పర్యటించనుంది. ప్రపంచంలోనే లింగ సమానత్వం ఎక్కువగా ఉన్న దేశాల్లో నార్వే ఒకటి అనేది తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా నార్వే పార్లమెంట్ తో పాటు, వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు,వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యే భారత ఎంపీల బృందం ఆ దేశంలో లింగ సమానత్వం, మహిళ సాధికారత అమలవుతున్న తీరును పరిశీలించనుంది. ఈసందర్భంగానార్వే పర్యటన వాణిజ్య పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. భారతీయ ఎగుమతులపై ఇటీవల అమెరికా భారీగా సుంకాలు విధిస్తున్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల వైపు భారత్ దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ పర్యటన కోసం శనివారం రాత్రికి నార్వే బయలు దేరనున్న సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఈవో మన్నే శ్రీనివాసరావు సేవలు అభినందనీయం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం వడలి శ్రీ అగస్తేశ్వరస్వామి దేవస్థానం, వెంకట్రామపురం శ్రీ పట్టాభిరామస్వామి దేవస్థానం ఈవోగా విధులు నిర్వహించిన మన్నే శ్రీనివాసరావు పదవీ విరమణ సందర్భంగా కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి చంటి, మాజీ పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గణపతినీడి వెంకట రామారావు, టి.ఎన్.ఎస్ నాయకుడు చిలుకూరి ప్రసన్న కుమార్ లు పాల్గొని శ్రీనివాసరావును పూలమాల వేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. మన్నే శ్రీనివాసరావు 1985లో దేవాదాయ శాఖలో చేరి నడిపూడి, ఆచంట, వేడంగి, కవిటం, జగన్నాధపురం, పండితవల్లూరు వంటి అనేక దేవస్థానాల్లో విధులు నిర్వహించారు. అనంతరం 2016 నుండి వడలి శ్రీ అగస్తేశ్వరస్వామి, వెంకట్రామపురం శ్రీ పట్టాభిరామస్వామి దేవస్థానాల ఈవోగా సేవలందించారు.తన పరిధిలోని ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు, ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో అత్యంత నిబద్ధతతో, క్రమశిక్షణతో, సేవాభావంతో పనిచేసిన ఆయనను పలువురు నాయకులు, భక్తులు ప్రశంసించారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 'తారా తళుకుతారా' అంటూ సినీ రంగ ప్రవేశం చేసిన గాయకుడు రాజు మృతి





**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** తారాతళుకు తారా అంటూ విక్టరీ వెంకటేష్ నటించిన లక్ష్మీ సినిమాతో గాయకుడిగా సినీ రంగంలోకి ప్రవేశించిన గోగులమండ రాజు (45) శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందారు. మండలంలోని చిట్టవరం గ్రామానికి చెందిన రాజు నరసాపురం లోని ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ విద్యాభ్యాసం చేశాడు. అనంతరం ఇంటర్మీడియట్, డిగ్రీ వై ఎన్ కళాశాలలో పూర్తి చేశాడు. సినీ రంగంపై ఆయనకు ఉన్న మక్కువతో కళాశాలలో జరిగే అనేక కార్యక్రమాలలో స్టేజ్ పై పాటల పాడేవాడు. కాలక్రమంలో శుభకార్యాలలో ప్రదర్శన లిస్తూ ఉండేవాడు. తనతోపాటు సినీ రంగ పాటలు పాడే మోహిని కుమారిని 2004 సంవత్సరం లో ప్రేమ వివాహం చేసుకున్నారు. గొంతు బాగా ఉండటం, పర్సనాలిటీ కూడా సినీ గేయానికి సరిపోవటంతో విక్టరీ వెంకటేష్ నటించిన లక్ష్మీ సినిమాలో తారాతళుకు తారా అనే పాట పాడే అవకాశం రాజుకు వచ్చింది. సినిమాతో పాటు ఈ పాట కూడా హిట్ అవ్వటంతో అనేక సినిమాలలో అవకాశం వచ్చింది. సుమారు 50 సినిమాలలో పాటలు పాడి తెలుగు ప్రేక్షకుల హృదయాలలో స్థిరమైన స్థా నాన్ని సంపాదించాడు. ఆయన ఇంటి పేరు గోగులమండ అయినప్పటికీ స్వగ్రామం చిట్టవరం కావడంతో చిట్టవరం రాజుగానే సినీ రంగంలో పిలిచేవారు. ఈ ప్రాంతానికి చెందిన రెబల్ స్టార్ కృష్ణంరాజు,మెగాస్టార్ చిరంజీవి ఆదరించారని గతంలో సూర్య ప్రతినిధితో రాజు తెలిపారు. గాయకుడు బాలసుబ్రమణ్యం,గోగుల రమణ సినీ రంగంలో అనేక అవకాశాలు కల్పించారు. కాలక్రమంలో సినీ రంగంలోనైనా, రాజకీయరంగంలోనైనా కులం అనేది తెలిసేసరికి అవకాశాలు తక్కువ అయిపోయాయని గతంలో సూర్య ప్రతినిధికి వివరించారు. అయినప్పటికీ చలించిపోకుండా దేశ విదేశాల్లో తెలుగు ప్రేక్షకుల కోరిక మేరకు ప్రదర్శనలు ఇచ్చేవారు. అమెరికా, కువైట్, దోహకటార్, అబుదాబి,సౌదీ అరేబియా తదితర 25 దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. అక్కడి తెలుగు ప్రజలు ఎంతో ఆప్యాయంగా ఆదరించే వారిని రాజు తెలిపారు. ఇటీవల కాలంలో క్రిస్టియన్ ఆల్బమ్‌లు చేయటం ప్రారంభించారు. హైదరాబాదులోని ఎస్ ఆర్ నగర్ లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న రాజుకు ఇద్దరు కుమారులు. శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు శనివారం స్వగ్రామం చిట్ట వరంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని రాజు పిన తండ్రి గోగులమండ చంద్రశేఖర్ తెలిపారు.రాజు మృతి వార్త తెలియగానే ఆయనతో చదివిన ఎంతోమంది ఆందోళనకు గురయ్యారు. స్వగ్రామం చిట్టవరం చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సాపురం ప్రాంతానికి చెందిన వాడై సినీ రంగ గాయకుడిగా ప్రసిద్ధి చెందిన రాజు సొంత ఊరు వచ్చినప్పుడల్లా తన చిన్ననాటి స్నేహితులను, బంధువులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవారని,సొంత ఊరు అంటే ఎంతో విపరీతమైన ప్రేమ అని ఆయన స్నేహితులు చెబుతున్నారు.చిట్టవరం రాజు మరణ వార్త సంగీత, సినీ అభిమానుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

**నరసాపురం,మేజర్‌న్యూస్:** ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వివిధ చోట్ల కార్మిక పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ నాయకులు నెక్కంటిసుబ్బారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులను కాపాడేందుకు ఏఐటీయూసీ రాజీ లేని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేటి మృత్యుంజయ, నెక్కంటి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.



## నేడు మంత్రి 'నిమ్మల' వేలేరుపాడు పర్యటన



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు నవంబర్, 1 వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు పాలకొల్లు నుండికారులో బయలు దేరి, 10 గంటలకు వేలేరుపాడు చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలవరంప్రాజెక్ట్ నిర్వాసితుల కు భూసేకరణ,ఆర్అండ్ఆర్ ప్యాకేజినిధులచెక్కులను అందజేస్తా రు. అనంతరం 1.30ని.లకు తిరిగిపాలకొల్లుబయలుదేరి వెళతారు.

# శ్రీ వై ఎన్ కళాశాలలో వల్లభాయి పటేల్ జయంతి




**నరసాపురం,మేజర్ న్యూస్** : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఏకతా దివాస్ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల అకాడమిక్ అండ్ రీసెర్చ్ అడ్వైజర్, గవర్నమెంట్ బాడీసభ్యులు ఆర్వి సుబ్బారావు మాట్లాడుతూ ,స్వాతంత్ర్య భారతదేశ తొలి ఉపప్రధానమంత్రి హోమ్ మంత్రి దేశాన్ని ఏకఖండంగా తీర్చిదిద్దిన సమైక్యతా మూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని మనం జరుపుకోవడం మన అదృష్టమని అన్నారు.అంతటి మహనుభావుడి జయంతిని నా ఆధ్వర్యంలో జరిపిస్తున్న ఎన్ఎస్ఎస్యూనిట్ వారికి ధన్యవాదములని,భారతీయ స్వాతంత్ర్య సమరయోధులు, రాజనీతిజ్ఞుడు పటేల్ 1947నుండి 1950 వరకు భారత తొలిఉపప్రధానిగా,హోంమంత్రిగా సేవలందించారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయటం భారతదేశ ఐకమత్యానికి ప్రతీకకు నిలువుటద్దమని,విద్యార్థినీ విద్యార్థులు ప్రజలంతా కూడా ఒకే నినాదంతో భారత దేశ చరిత్రను సువర్ణాక్షరాలతో రాయాలని' ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం,డాక్టర్ కమిలి రంగారావు,హెచ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినమిల్లి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్స్ చింతా సోమేశ్వరి,యాకోబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు స్థానిక సమస్యలపై మొరపెట్టుకున్న మహిళలు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్** : మంతా తుఫాను ప్రభావంతో నేలకొరిగినటువంటి పంట పొలాలను సందర్శించిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు. ఎస్సీ ప్రాంతానికి చెందినటువంటి మహిళలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో అకాల వర్షాలతో ఇల్లు లోకి నీరు చేరి దోమలు బారిన పడుతున్నామని తెలియజేశారు. లోతట్టు ప్రాంతం అయి ఉండుటవలన మురుగనీరు గృహాల వెంబడి పోవుటకు డ్రైనేజీ లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని రాత్రి వేళలో పాములు దోమలు బెడద అధికంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు సర్వీస్ లైన్ ఉండుటవలన భయం ఆందోళనకు గురవుతున్నామని సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.